# Eenadu

## Payment Banks are Came

**Date: 21/08/2015 | Edition: Hyderabad | Page: 9 | Source: Bureau | Clip size (cm): W: 5 H: 8**

**Clip: 1 of 1**


చెల్లింపు బ్యాంక్ ఏర్పాటుకు

### టెల్కోలతో తపాలా శాఖ చర్చలు

**వొడాఫోన్, ఫినోపేటెక్‌లతో ఐసీఐసీఐ జట్టు!**

ముంబయి: చెల్లింపు బ్యాంక్ ఏర్పాటుకు తాము కొత్త భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామని తపాలా శాఖ పేర్కొంది. చెల్లింపు బ్యాంక్‌కు అనుమతి పొందిన టెలికామ్ కంపెనీలతో చర్చలు జరుపుతున్నామనివెల్లడించింది. ఆర్‌బీఐ నుంచి తపాలా శాఖ సూత్రప్రాయ అనుమతి పొందిన విషయం తెలిసిందే. 'మేం చాలా ఉత్తేజితం అయ్యాం. కొత్తగా డిజిటల్ పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టనున్నాం. అందరికీ లాభం కలిగించేలా భాగస్వామి కోసం చూస్తున్నామ'ని పోస్టల్ సర్వీసెస్ బోర్డు సభ్యుడు ఎం.ఎస్.రామానుజన్ తెలిపారు. దేశవ్యాప్తంగా 1,55,015 తపాలా కార్యాలయాలను తపాలా శాఖ కలిగి ఉంది. ఇందులో 1,39,144 గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి వీటితో కొత్త భాగస్వామికి విస్తృత స్థాయిని అందించనుంది. ఆర్‌బీఐ నుంచి అనుమతి పొందిన మరో సంస్థ చోళమండలం డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్ కూడా భాగస్వామి కోసం చూస్తోంది.

కాగా ఐసీఐసీఐ బ్యాంకుకు ఇప్పటికే వొడాఫోన్, ఫినో పేటెక్‌లలో పెట్టుబడులు ఉన్నాయి. అయితే చెల్లింపుల బ్యాంకు కోసం ఈ రెండింటిలో దేనితో భాగస్వామ్యం కుదుర్చుకోవాలన్నంది ఇంకా నిర్ణయం తీసుకోలేదని బ్యాంకు తెలిపింది.